www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -76 ఆదివారం 15 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హాలీవుడ్, బాలీవుడ్

# హైదరాబాద్‌కు రావాలి

### గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

- సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తాం
- ప్రభుత్వపరంగా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు
- కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటాం
- 'తెలంగాణ రైజింగ్-2047' డాక్యుమెంట్‌లో..
- ఒక చాప్టర్ సినీ పరిశ్రమకు కేటాయిస్తాం
- దానికి తగ్గట్లుగా ప్రణాళికను రచించండి
- రాష్ట్ర అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి
- ఇంకా 22 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో ఉంటా
- గద్దరన్న అంటే ఒక చైతన్యం.. ఒక విప్లవం



**హైదరాబాద్, జూన్ 14ప్రజావినికిడి:** "రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటునందిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినందించడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్నమిగతాది 2లో...

## విమాన ప్రమాద ఘటనపై

# ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ జూన్ 14ప్రజావినికిడి:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు.మిగతాది 2లో...




## రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే

# రాళ్ల దాడా..?

### వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు



**అమరావతి, జూన్ 14ప్రజావినికిడి:** రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడి చేయించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఈరోజు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ ట్వీట్ చేశారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో రైతులను పరామర్శించి భరోసా చెప్పేందుకే తాను అక్కడికి వెళ్లానని జగన్ తెలిపారు.మిగతాది 2లో...

## నీట్ యూజీ-2025 ఫలితాలు విడుదల...

# తెలుగు విద్యార్థుల హవా



- తెలంగాణ నుంచి 41,584 మంది,
- ఏపీ నుంచి 36,776 మంది అర్హత
- తెలంగాణ నుంచి కాకర్ల జీవన్‌కు 18వ ర్యాంక్
- ఏపీ నుంచి దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్
- మే 4న దేశవ్యాప్తంగా నీట్ యూజీ పరీక్ష

**అమరావతి,జూన్ 14ప్రజావినికిడి:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్‌టీఏ సూచించింది.మిగతాది 2లో...

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

- 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు


2లో

## పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

- ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పరం భీకర దాడులు
- మరో ఇద్దరు ఇరానీ కమాండర్ల హతం
- ఇరాన్ దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెలీలు మృతి
- డజన్ల సంఖ్యలో క్షతగాత్రులు
- నివాస ప్రాంతాలపై దాడులు ఆపకపోతే టెహ్రాన్ మండిపోతుందంటూ ఇజ్రాయెల్ హెచ్చరిక


2లో



# అవినీతి ఉండొద్దు

- జీరో కరెప్షన్ లక్ష్యంగా ఏపీ.. ఎవరు అవినీతికి పాల్పడినా సహించం
- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ.. రుజువైతే ఆ వెంటనే చర్యలు తప్పవు
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో చంద్రబాబు స్పష్టీకరణ
- 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు.. ఆగస్టు 15 నాటికి
- అన్ని సేవలూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి
- 10 ముఖ్య సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై అత్యధిక శాతం ప్రజలు సంతృప్తి

## జగన్, కేసీఆర్ అవగాహనతోనే

# ఏపీకి తెలంగాణ నీళ్లు

- కృష్ణా జలాల వాటాను కేవలం 299 టీఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జూన్ 14ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. హరీశ్ రావు వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన కొట్టిపారేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను వివరిస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి స్వయంగా లేఖ రాశాను. ఈ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మౌనం వహించలేదుమిగతాది 2లో...

# హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్‌కు రావాలి

(మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. దానికి తగినట్లుగా చాప్టర్‌ను రచించాలని సినీ ప్రముఖులకు సూచించారు. శనివారం రాత్రి హైటెక్స్‌లో జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "సుమారు 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిని నిర్వహించాలని సినీ ప్రముఖులు, దిల్‌రాజు వంటివారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖులకు నా అభినందనలు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి, మీకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా, మిమ్మల్ని అభినందించాలన్న ఆలోచనతో ఈ అవార్డులను మళ్లీ పునఃప్రారంభించింది" అని రేవంత్ వివరించారు.తెలుగు సినీ పరిశ్రమను గుర్తించడానికి, డైరెక్టర్లను, నటులను, ఇతర కళాకారులను గుర్తించి అవార్డులు ఇవ్వాలని, ఆ అవార్డులకు నంది పేరు పెట్టాలని 60 ఏళ్ల క్రితం 1964లో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని 14 ఏళ్ల క్రితం వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రులు కొనసాగిస్తూ వచ్చారని తెలిపారు. మొట్టమొదటి నంది ఉత్తమ నటుడి అవార్డును అక్కినేని నాగేశ్వరరావు తీసుకున్నారని, అలాంటి గొప్ప కళాకారుడికి ఆనాటి ప్రభుత్వం సముచిత గౌరవాన్ని ఇవ్వడాన్ని అందరం గుర్తు చేసుకోవాలని అన్నారు. వివిధ కారణాల వల్ల 14 ఏళ్ల క్రితం



ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ కొనసాగించాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నంది అవార్డులను 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులు'గా ఇస్తోందని పేర్కొన్నారు.. ప్రముఖులంతా ఇక్కడ ఉండి, పరిశ్రమంతా ఒక్కటేనని, పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆహ్వానిస్తున్నామంటూ సమయాన్ని కేటాయించడాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో భారతీయ సినీ పరిశ్రమ అంటే బాలీవుడ్ అని చర్చించుకునేవారని, తెలుగు సినీ పరిశ్రమ అంటే చెన్నైలో ఉందని మాట్లాడుకునేవారనిఅన్నారు. కానీ, ఈనాడు భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అంటున్నారని తెలిపారు. "తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక అని మీరు నిరూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మిమ్మల్ని అభినందిస్తున్నా. సినీ పరిశ్రమకు సంబంధించి మొదటి తరమంటే అన్న నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు. రెండో తరమంటే కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు. మూడో తరమంటే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున. ఈ రోజు నాలుగో తరం సినీ పరిశ్రమ ఇక్కడ ఉంది. నాలుగో తరంలో పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, అల్లు అర్జున్.. ఇలా వీరి తరం ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తోంది. విద్యార్థి దశలో నాకు పరిచయం ఉన్నవారు సినీ పరిశ్రమలో రాణిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. బన్నీ, వెంకట్, అశ్వనీదత్ అమ్మాయిలు, అల్లుడు నాగ్ అశ్విన్.. వీళ్లందరూ కాలేజ్ డేస్‌లో నాకు తెలుసు. వారందరూ రాణిస్తుండడం పట్ల అభినందిస్తున్నాను" అని రేవంత్ అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంలో ఇతర రంగాల్లాగే సినీ ఇండస్ట్రీ కూడా గొప్ప పరిశ్రమగా రాణించాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అన్నారు. ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో.. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చెందేలా నడిపిస్తానని ప్రధానమంత్రి మోదీకి చెప్పానన్నారు. అది జరగాలంటే సినీ పరిశ్రమ కూడా గొప్పగా అభివృద్ధి చెందాలన్నారు. "హాలీవుడ్ అంటే అమెరికాకు, బాలీవుడ్ అంటే ముంబైకి వెళుతున్నాం. నేను దర్శకుడు రాజమౌళిని అడుగుతున్నా. ప్రపంచమే గుర్తించేలా అద్భుతమైన సినిమాలు తీయగలిగిన మీరు.. ఆ పరిశ్రమను ఈ గడ్డ మీదకు ఎందుకు తీసుకురావడం లేదు? హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ గడ్డ మీద ఉండాలి. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఐటీ, ఫార్మా, డిఫెన్స్ పరిశ్రమలను ప్రోత్సహించినట్లే సినీ పరిశ్రమను కూడా ప్రోత్సహిస్తాం. ప్రణాళికను మీరు రచించండి. మా 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ ఇస్తాం. ఆ చాప్టర్‌ను రాయాల్సిన బాధ్యత ఇక్కడున్న సినీ పెద్దలందరిపై ఉంటుంది. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. ఇక్కడి నుంచి 22 ఏళ్ల సమయం ఉంది. ఈ 22 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా. ఏహోదాలో ఉన్నా... మీకు అండగా నిలబడతా" అని సీఎం హామీ ఇచ్చారు.తెలంగాణకు ఎవరైనా రావొచ్చునని, వ్యాపారం చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 కంపెనీల ఫుట్‌ఫాల్స్ తెలంగాణలో ఉన్నాయని చెప్పారు. దేశంలోని ఏ నగరంలోనూ ఈ స్థాయిలో లేవన్నారు." బెంగళూరు, అమరావతి, ముంబై, చెన్నై, ఢిల్లీ మెట్రోపాలిటన్ సిటీలంటూ మాట్లాడుతుంటారు. వీళ్లెవరూ మాకు పోటీ కాదు. వీళ్లంతా మాకు సోదరులు. న్యూయార్క్, టోక్యో, జపాన్, దక్షిణ కొరియా, చైనాతో మా పోటీ. పరిశ్రమల విషయంలో చైనాతో, అభివృద్ధిలో దక్షిణ కొరియాతో, టెక్నాలజీలో జపాన్‌తో పోటీ పడదలచుకున్నాం.

# అవినీతి ఉండొద్దు

## 10 ముఖ్య సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం

**అమరావతి, జూన్ 14ప్రజావినికిడి:**జీరో కరప్షన్' లక్ష్యంగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ శాఖలో ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ అభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి.. వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ వివరాలతో పాటు పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని ఆదేశించారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు ఆగస్టు 15 కల్లా అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా అందించాలని తెలిపారు. మరోవైపు దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించే ప్రక్రియ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలని అధికారులను ఆదేశించారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని చెప్పారు

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ-వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రెటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు-పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

, చట్టపరంగానే మా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం" అని ఆయన వివరించారు.

తెలంగాణ నదీ జలాల హక్కులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తీవ్ర నష్టం కలిగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "కృష్ణా నదిలో తెలంగాణ వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేసి రాష్ట్రానికి అన్యాయం చేసింది బీఆర్ఎస్ కాదా? వారి హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి ఏపీకి నీటిని తరలించారు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అపెక్స్ కౌన్సిల్‌ను ఎందుకు సంప్రదించలేదు?" అని ఆయన ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రోజూ మూడు టీఎంసీల నీటిని తరలిస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. "జగన్, కేసీఆర్ మధ్య ఉన్న అవగాహనతోనే తెలంగాణకు రావాల్సిన నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# నీట్ యూజీ-2025 ఫలితాలు విడుదల...

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

# పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

**జూన్ 14ప్రజావినికిడి:**

టెహ్రాన్: ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నె లకొన్నాయి. తాజాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి జరిపిన క్షిపణిదాడుల్లో ఇరాన్ మరో ఇద్దరు కీలక అధికారులను కోల్పోయింది. స్థానిక మీడియా ఈ మేరకు వివరాలు తెలియజేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెం దిన సాయుధ దళాల జనరల్ స్టాఫ్ నిఘా డిప్యూటీ జనరల్ ఘోలామ్రేజా మెహ్రాబీ, ఆపరేషన్ డిప్యూటీ జనరల్ మెహదీ రబ్బానీలు మృతి చెందినట్లు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారికంగాఎలాంటి ప్రకటనా రాలేదు. కాగా శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ ఇరాన్ సుప్రీం కమాండర్ అయతుల్లా అల్‌ఖమేనీ నివాసం సమీపంలోను వైమానిక దాడులు జరిపినట్లు తెలుస్తోంది.

దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నా యి. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురువారం రాత్రినుంచి ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇరానియన్ రెల్యూషనరీ గార్డ్ కోర్ చీఫ్ మేజర్ జనరల్ హెస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి,దేశ క్షిపణి కార్యక్రమఅధిపతి జనరల్ అమీర్ అలీ హాజీ జాదేతో పాటుగా పలువురు అణు శాస్త్రవేత్తలు మృతి చెందారు. మరో వైపు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. శనివారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున జరిపిన క్షిపణి దాడుల్లో కనీసం ముగ్గురు ఇజ్రాయెలీలు మృతిచెందగా డజన్ల సంఖ్యలో గాయపడినట్లు తెలుస్తోంది. కాగా గత రెండు రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 78 మంది మృతి చెందగా, 320మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై భారీ



సంఖ్యలో డ్రోన్లు, వందల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది.

ఈ దాడులతో ఇరాన్ రాజధాని టెల్ అవివ్, జెరూసలెం నగరాలపై ఆకాశమంతా మంటల వెలుగులు నిండుకోగా, దిగువన నివాస భవనాలను వణికి పోయాయి. దీంతో ఇప్పటికే గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంతో భయంతో బిక్కచచ్చిపోయిన పౌరులను గంటలపాటు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవలసిందిగా ఇజ్రాయెల్ మిలిటరీ అభ్యర్థించింది. కాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలపై బాబంబుల వర్షం కురిపించింది. అణు, మిలిటరీ స్థావరాలు సహా 200కు పైగా లక్షాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇస్ఫహాన్ అణు కేంద్రంపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఫోర్డో అణు కేంద్రం పరిమితంగా దెబ్బతిన్నదని ఇరాన్ సైతం ధ్రువీకరించినట్లు 'ఇర్నా' వార్తాసంస్థ తెలిపింది.

ఇజ్రాయెల్ అంతర్జాతీయ ఏర్‌పోర్టు మూసివేత

ఇదిలా ఉండగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో టెల్ అవివ్ సమీపంలోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తదుపరి ఉత్తర్వుల దాకా మూసి ఉంచుతున్న ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. అయితే లెబనాన్, జోర్డాన్ తదితర గల్ఫ్ దేశాలు మాత్రం శనివారం తమ గగనతలాలను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించాయి.

**ఇరాన్‌లోని భారతీయ ఎంబసీ సూచనలు**

ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌లోని భారత దౌత్యకార్యాలయం ఇరాన్‌లోని భారతీయులకు అత్యవసరంగా సంప్రదించేందుకు ఫోన్ నంబర్లతో కూడిన వివరాలను జారీ చేసింది. అంతేకాకుండా అనవసరంగా తిరగొద్దని, సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను పాటించాలని సలహా ఇచ్చింది. అత్యవసరమయితే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ం 98 9128 109 115, ం98 9128109 109లను ఎంబసీ శుక్రవారం ఎక్స్‌లో ఉంచిన పోస్టులో తెలిపింది.

# రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?: జగన్

(మొదటి పేజీ తరువాయి)

తన పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారని జగన్ తెలిపారు. అయితే, తాము వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళ్లు విసిరి గలాటా చేయించారని ఆరోపించారు. ఈ రాళ్ల దాడి వెనకున్న పన్నాగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు, రైతులు అత్యంత సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. రాళ్ల దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలు, రైతులపైనే పోలీసు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది అంటూ జగన్ ట్వీట్ చేశారు. ఆ నలభై మంది టీడీపీ కార్యకర్తలపై అక్కడున్న 40 వేల మంది ప్రజలు తిరగబడి ఉంటే ఏం జరిగి ఉండేదని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి, అన్యాయాన్ని సరిదిద్దాలని కోరితే తానేదో విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆరోపించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

# ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

**విశాఖపట్నం,జూన్ 14ప్రజావినికిడి:**ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు- చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు-చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు- 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు-చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు- చేసి, ఒక యోగా -ట్రైనర్‌ను అందుబాటు-లో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ-, కేంద్ర ఆయుష్ విభాగాలతో పాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 15 జూన్ 2025

# విమాన ప్రమాదాలు -అప్రమత్తం

## అంతర్గత ఆడిటింగ్‌లు..ప్రత్యేక తనిఖీలు

## ఎయిరిండియా బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ,**జూన్ 14ప్రజావినికిడి:**జరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీ-వల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

----------------

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

## 19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు



న్యూఢిల్లీ,**జూన్ 14ప్రజావినికిడి:**ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.

-----------------

# విమానయాన రంగం పురోగమించాలి !

**జూన్ 14ప్రజావినికిడి:**

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి.

విమానాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో



ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమానాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న

ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరపున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి మున్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు

**కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు**

**జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం**

**మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత**

విజయవాడ,**జూన్ 14ప్రజావినికిడి::** మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైకాపా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా



రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గుచేటు అంటు వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించ కూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు. వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటు-న్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పే-టె-ంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు- భారీగా గంజాయి పట్టు-కున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానెల్‌లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి 'తల్లికి వందనం' పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే .. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్సీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా అని హోం మంత్రి ప్రశ్నించారు.

# ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు




న్యూఢిల్లీ**జూన్ 14ప్రజావినికిడి:** ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

# ఉగ్రమూకలకు ఎదురొడ్డి ప్రాణార్పణం

## మరణించిన ఆదిల్ షా భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

శ్రీనగర్**జూన్ 14ప్రజావినికిడి:** జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ఉదంతంలో ఎదురొడ్డి నిలిచిన ధీరుడి ఆత్మకు శాంతి కలిగే సంఘటన ఇది. పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానికుడైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి తెలిసిందే. అతని కుటుంబ సభ్యులను జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఇవాళ కలుసుకున్నారు. దివంగత హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అఖ్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగమిస్తూ దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు భారత సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. కాశ్మీర్ లోని ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్.. అమర్‌నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్‌గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ప్రతీ రోజులానే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరుపుతోంది. దీంతో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక ఆదిల్‌ని గన్‌తో కాల్చి పొట్టన బెట్టుకున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో ఐదుగురు సభ్యుల ఉగ్రమూక, అక్కడి మైదానంలో విహరిస్తున్న పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టు-కున్న సంగతి తెలిసిందే. ఈ మారణహోమానికి ఆదిల్ అహ్మద్ థోకర్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహించినట్టు- గుర్తించారు. ఇతడు పాకిస్తాన్ లో శిక్షణ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి ఇతర ఉగ్రవాదులతో సమన్వయం చేసుకుని, పర్యాటకులపై దాడికి పాల్పడ్డట్టు- సమాచారం. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దాదాపు100 మంది ఉగ్రవాదుల్ని మట్టుపెట్టడం, తర్వాత ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన :బట్టె రాజ్ కుమార్..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 14**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా అనేక సేవా కార్యక్రమాలు చేశారని కాంగ్రెస్ పార్టీలో అతి ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందుతూ పేద ప్రజల మనసును చురకొన్న గొప్ప నాయకుడు బట్టి విక్రమార్క అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలనలో భాగంగా ముందుకు దూసుకెళ్తూ ప్రజల మన్నలను పొందుతున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

## వడ్డెరులు సమస్యలు పరిష్కరించాలి



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అధ్యక్షతన వెనకబడిన తరగతులు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి గతంలో గ్రేటర్ హైదరాబాద్ లో జరుగుతున్న వడ్డెర సమస్యలపై పరిష్కరించాలని ఇచ్చిన వినతి పత్రంపై ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మంత్రిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి సమస్యలపై తగు పరిస్కారం కొరకు అధికారులతో మాట్లడడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ లో గల సమస్యల గురించి సీఎంకు అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేస్తానని సంఘం నాయకులకు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వడ్డెర సంఘం లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం తెలంగాణ (గన్నుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య,వడ్డెర సంగం ముఖ్య సలహాదారుడు డైరెక్టర్ డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, మక్కల పెంటేష్, వల్లపు లక్ష్మీనారాయణ, దండవుల రాములు, పల్లపు సత్యనారాయణ(మూసాపేట్),పల్లపు గణేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు వెంకటకృష్ణ, వడ్డెర లేబర్ కాంటాక్ట్ సొసైటీ రాష్ట్ర నాయకులు సంపంగి రమేష్,ఇరగదిండ్ల సాయి కృష్ణ, జి. కుమార్, బి.నరసింహ, ఓ.నరేష్,పి.నగేష్, పి.సాయి.గండికోట శివ,జి.శీను, జి.లక్ష్మణ్,గోవుల సతీష్,సంపంగి,వడ్డెర సంఘం నాయకులు, ట్రస్టు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ మణికొండ 100 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి..

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాం ధూళిపాళ..






**ప్రజావినికిడి, (గండిపేట్):జూన్ 14,** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మణికొండ మున్సిపాలిటీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్,అల్కాపురి టౌన్ షిప్ లో జరిగిన గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

### గుడ్ మార్నింగ్ మణికొండా కార్యక్రమంపై 100 రోజుల నివేదిక

కిక్కిరిసిన కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీతారాం ధూళిపాళ తన సందేశం ద్వారా గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని 2025 మార్చి 3 న మొదలుపెట్టి నుండి ప్రజల వద్దకు చేరుకుని వారితో మమేకమై పరిష్కారము లేని దీర్ఘకాలిక పౌర సంబంధిత సమస్యలు తెలుసుకొన్న సారాంశంలో మణికొండ లో గత 5 సంవత్సరములు కాంగ్రెస్ బీజేపీ ఆధ్వర్యంలోని మున్సిపల్ కౌన్సిల్ అనేక ముఖ్యమైన అంశాలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని. ప్రజలతో జరిగిన పరస్పర చర్యల్లో 95 శాతం మంది ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ మా ప్రయత్నాలను అభినందించారు.
మణికొండ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైన అంశాల్లో ముఖ్యంగా 2019 లో 45 లక్షల బడ్జెట్‌తో పునాది రాయి వేసిన అంబేద్కర్ భవన్‌పై ఎలాంటి చర్యలేదు, ఇది భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం కాబట్టి బాబాసాహెబ్‌కు అవమానకరం.పుప్పాలగూడ గ్రామం నుండి శ్మశాన వాటికకు వెళ్లే పాత రోడ్డు ఒక బిల్డర్ ఆక్రమించు కోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నను ఎటువంటి చర్యలేదు. మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ, తిరుమల హిల్స్, పంచవటి కాలనీ మొదలైన చోట్ల కాలిస్థలంలు పరిరక్షించడంలో ఎటువంటి చర్య లేదు. తిరుమల హిల్స్‌లో హైడ్రా అధికారులను సంప్రదించిన తర్వాతే రికవర్ చేయగలిగారు. అలాగే హై టెన్షన్ వైర్ లైన్ల కింద వెంకటేశ్వర కాలనీ రోడ్డుకీ చర్య లేదు.ట్రయల్స్ దగ్గర హై టెన్షన్ వైర్ లైన్ల కింద బాక్స్ డ్రైన్ కమ్ రోడ్డు పైనా చర్య లేదు. పుప్పాలగూడలో ధోబీ ఘాట్ అభివృద్ధిపై 2 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. బుల్కాపూర్ నాలా మరియు పాండెన్ వాగు నాలకు సంబంధించి దుర్వాసన అలాగే దోమల సమస్యను నివారించేందుకు ఎటువంటి చర్యలేదు. గత సంవత్సరం వరకు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో రోడ్డు మరమ్మత్తులపై ఎటువంటి చర్య లేదు అలాగే రోడ్ వెడల్పు పనుల పైనా చర్యలు లేవు.అక్రమ నిర్మాణాలపై ఎటువంటి నియంత్రణ చర్య లేదు.ప్రాపర్టీ ట్యాక్స్ పెంపు అంశంపై కౌన్సెల్ లో ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదు.
మణికొండ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా 40 హైరైజ్ అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో సమగ్ర డ్రెయినేజ్ ప్రణాళికపై ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదు.నీటి రిజర్వాయర్లు 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించ బడ్డప్పటికీ,వాటిని వినియోగంలోకి తేవడంలో ఎటువంటి చర్య లేదు.పరిశుభ్రత కార్మికుల జీతాలు, ఉద్యోగుల సంఖ్య, జీవన ప్రమాణాలు పెంచే దిశగా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి చర్య తీసుకోలేదు.వీధి శునకాలకి ఆశ్రయం కల్పించే హోం ఏర్పాటుపై ఎటువంటి చర్య లేదు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు లేవు.విద్యుత్ సరఫరాకు ఉన్న డిమాండ్‌ను ప్రాజెక్ట్ చేయడంలో మున్సిపాలిటీ విఫలమైంది.ప్రజల కోసం,ముఖ్యంగా మహిళల కోసం పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటులో సరైన చర్యలు లేవు. స్ట్రీట్ వెండర్ల చట్టం 2014 అమలులో ఎటువంటి పురోగతిలేదు. ఫలితంగా వీరికి జీవన ప్రమాణాల్లో ఎటువంటి మెరుగుదల లేదు.రెడీ మిక్స్ కాంక్రీట్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు అమలు లోనూ,వారి ట్రక్కుల రాకపోకల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ లోనూ మున్సిపాలిటీ విఫలమైందనీ తెలియ పరచారు.అటు పిమ్మట సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంస్థాగత ఖాళీలను భర్తీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు గుడ్ మార్నింగ్ మణికొండ ప్రోగ్రామ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమము,ఇలాంటి కార్యక్రమాలు నిరంతర కొనసాగిస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని అన్నారు.అదేవిధంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడుతూ రాజేంద్రనగర్ ప్రజల పక్షాన నిలబడదామని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉట్టి మాటలు కట్టిపెట్టు.. గట్టిమేలు తలపెట్టు..!

**నల్లమల బిడ్డా.. పాలమూరు పరిస్థితి ఏంటి..**
**ప్రాజెక్టు విషయంలో ఎందుకింత జాప్యం..**
**భారత్ పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పింది..**
**ఇకనైనా దుష్ప్రచారాలు మానండి..**
**ఫోన్ టాపింగ్ వ్యవహారం ఇంకా ఎంతకాలం సాగదీస్తారు..**
**మోడీ చేసిన పనులకు ప్రచారం లేదు..**
**కాంగ్రెస్ అంటేనే కుంభకోణం..**
**బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజం..**
**షాద్ నగర్ లో మోడీ 11 సంవత్సరాల పాలన పై మీడియా సమావేశం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మాట్లాడితే తాను నల్లమల బిడ్డను అంటూ ప్రచారం చేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో 11 సంవత్సరాల మోడీ పాలనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గతంలో కేసీఆర్ ఇక్కడ ఎంపీగా గెలిచి తాను పాలమూరు బిడ్డనని ప్రచారం చేసుకొని ప్రాజెక్టును ఒక్క అడుగు కూడా ముందుకు తీసుకోకుండా వెళ్లిపోయారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా ఆయననే అనుసరిస్తున్నారని ఆరోపించారు.ఇద్దరు కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామన్నారని, అప్పుడు కెసిఆర్ కు గాని,ఇప్పుడు రేవంత్ రెడ్డికి గాని కుర్చీలు దొరకడం లేదని ఎద్దేవా చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేస్తుందని తాను ఆనాడే చెప్పినా ఎవరు పట్టించుకోలేదని, ఇప్పుడు కూడా కేవలం కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో ఒక వంతు పాలన అయిపోయిందని ఇంకా ఎంతకాలం దీనిని సాగదీస్తారని ప్రశ్నించారు.భారతీయ జనతా పార్టీ ఏం చేసింది అని ప్రశ్నించే కాంగ్రెస్ మధ్యతరగతి వర్గాలకు 12 లక్షల పన్ను పరిమితిని విధించిన సంగతి గుర్తుంచుకోవాలన్నారుఅదేవిధంగా దళిత వర్గాల కోసం గత బడ్జెట్లో 1.5 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. కులాల గణన చేయాలంటూ పట్టుబడుతున్న రాహుల్ గాంధీ ఒక్కసారి బిజెపి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేలను, ఎంపీలను చూడాలన్నారు. ఇందులో 80 శాతం ఎస్సీ ఎస్టీ వర్గాలు, మహిళలు ఉన్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల పార్టీ అని,బిజెపి పారదర్శకంగా పనిచేస్తుందని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో ప్రధానమంత్రి మోడీ ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల కోసం తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువత, నిరుద్యోగులు, కార్మికులు, మహిళలు..ఇలా అన్ని వర్గాలకు తమ ప్రభుత్వ హయాంలో ప్రయోజనాలు చేకూరాలని స్పష్టం చేశారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అవతరించిందని అన్నారు.

### పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాం..

యుద్ధాల ద్వారా ప్రపంచ వినాశనాన్ని కోరుకునే కుటిల బుద్ధి భారత్ కు లేదని, ఇప్పటి దాకా మన దేశం తన సొంత అవసరాల కోసం ఏ దేశాన్ని కూడా టార్గెట్ చేయలేదని రఘునందన్ రావు అన్నారు.ఉగ్రవాదుల మూక మతాన్ని అడిగి మరి తెహల్గామ్ లో మారణకాండకు తెగిస్తే వారికి బుద్ధి చెప్పేందుకు పాకిస్తాన్ మీద దాడి చేసి వారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. అంతేతప్ప పాకిస్తాన్ లో జీవించే



సామాన్య ప్రజలను ప్రభుత్వం లక్షం చేసుకోలేదన్నారు.కానీ దీనిపై కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారాలకు తెగబడుతుందని పేర్కొన్నారు. టెర్రరిస్టులకు అతీతమైన దేశం మన భారతదేశం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ చేసే అనవసరమైన దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అంజన్ కుమార్ గౌడ్,డాక్టర్ ప్రేమ్ రాజ్,బొక్క నరసింహారెడ్డి, మల్లారెడ్డి,మాజీ ఎమ్మెల్యే రత్నం, బోసుపల్లి ప్రతాప్,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేష్ గుప్తా,డాక్టర్ టంగుటూరు విజయ్ కుమార్,కమ్మరి భూపాల చారి, కందూరి మనోహర్ రెడ్డి,ప్యాట అశోక్, ఎన్కనోళ్ల వెంకటేష్, పసుపుల ప్రశాంత్, కురుమయ్య,చెట్ల వెంకటేష్ వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ ఛాంబర్ దగ్గర జరిగే ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలి.

### ఆమ్ ఆద్మీ పార్టీ హేమాజిల్లోజు.. - నవోదయం పార్టీ శివ శంకర పటేల్..




**ప్రజావినికిడి, (గండిపేట్):జూన్ 14,** ఫిల్మ్ ఛాంబర్ దగ్గర జరిగే ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ హేమాజిల్లోజు,నవోదయం పార్టీ శివ శంకర పటేల్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం మణికొండ మున్సిపల్ చిత్రపురి కాలనీలో ఫిల్మ్ ఛాంబర్ దగ్గర జరిగే ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ హేమాజిల్లోజు నవోదయం పార్టీ శివ శంకర పటేల్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం సినిమా సాంకేతిక నిపుణులు, సినిమా కార్మికులు, జూనియర్ ఆర్టిస్ట్ సభ్యులు అందరూ రేపు ఉదయం 10 గంటలకు ఫిల్మ్ ఛాంబర్ దగ్గర జరిగే ధర్నా లో పాల్గొని, చిత్రపురిలో నూతనంగా నిర్మించబోయే ఇల్లు అన్నీ సింగల్ బెడ్ రూమ్ 7-8 లక్షలు రూపాయలు అదేవిధంగా డబల్ బెడ్ రూమ్స్ 25-27 లక్షలు రూపాయలు కు మాత్రమే ధర పెట్టి,ఈ రెండు కేటగిరీలు మాత్రమే నిర్మించాలని డిమాండ్ చేద్దాం కాబట్టి అందరూ తప్పకుండా వచ్చి, మీకు అందుబాటులో ఉండే ఇల్లు మాత్రమే నిర్మించుకుందాం అని మన సినిమా కార్మికులకు ఇల్లు దక్కే చివరి అవకాశం వదులుకోవద్దని అన్నారు.

## శంషాబాద్ హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినశంషాబాద్ డీసీపీ రాజేష్, శంషాబాద్ జోన్ పోలీస్ సిబ్బంది..




**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 14,** శంషాబాద్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ విజయ్ పోలీస్ స్టేషన్ నందు విధులకు హాజరు అయి పేట్రోలింగ్ మొబైల్ నందు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తాను మరణించగా,అతని కుటుంబానికి శంషాబాద్ జోన్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి మొత్తం 15,00,000/- రూపాయలు విజయ్ కుటుంబ సభ్యులకు శంషాబాద్ డీసీపీ రాజేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏఐడి డీసీపీ పూర్ణచంద్ర, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ, శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి,ఆర్ జి ఐ ఇన్స్పెక్టర్ బాలరాజు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్, ఇతర పోలీస్ సిబ్బంది హాజరు అవ్వడం జరిగింది.ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరిక..





**ప్రజావినికిడి, (మెదక్):**నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండల్ పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ సమక్షంలో పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కండువా వేసుకుని బిజెపి పార్టీలోకి మామిడి నర్సారెడ్డి, కురుమ నర్సింలు,అయ్యగారి షాదుల్లా,పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు రావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్,సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్,నారాయణ రెడ్డి నర్సాపూర్ కౌన్సిలర్ సంఘసాని సురేష్ ,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండల రావు,ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల బిక్షపతి,జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,మాజీ సర్పంచ్ రాజేందర్,ఆంజనేయులు చారి,గోపి నాయక్,శివంపేట మండలం బిజెపి ఉపాధ్యక్షుడు వినోద్, సీనియర్ నాయకులు సంజీవులు దుబ్బ శేఖర్,రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు,వివిధ మోర్చా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# గండిపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా అందె లక్ష్మణ్ రావు..



**ప్రజావినికిడి, (గండిపేట్):జూన్ 14,** గండిపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా అందె లక్ష్మణ్ రావు నియమించినందుకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లొల్ల కార్తీక్ రెడ్డికి అందే లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై తొలి,మలి ఉద్యమాల్లో పాల్గొన్న కరడు గట్టిన తెలంగాణ వాది, సమాజ సేవకుడు గత 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సేవయే పరమావధిగా ప్రజా సంక్షేమ ఆశయంతో ప్రజల హక్కుల సాధనకై సమర్ధతే నెచ్చెలిగా నిలిచే దారులకు వాకిలిగా కలం అస్త్రమై సత్యం శక్తియై న్యాయం నేస్తమై సమాజానికి దారియై గొంతు గళమై ప్రజా సంక్షేమ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న దరిమిలా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి, స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ సమష్టి నిర్ణయంతో, నమ్మకంతో పార్టీ ఉపాధ్యక్ష పదవిని అందె లక్ష్మణ్ రావుకు కట్టబెట్టి,బాధ్యతలను అప్పజెప్పినందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఇచ్చిన బాధ్యతను గురుతర బాధ్యతగా గులాబీదళ సైనికునిగా పార్టీ విధేయునిగా స్వీకరిస్తూ భారత రాష్ట పార్టీ సేవలో భాగంగా మనసా వాచా కర్మణ మణికొండలో నాయకులకు కార్యకర్తలకు అనుసంధాన కర్తగా ఆలోచనల ప్రభావంతో యువతకు మార్గదర్శనం గావిస్తూ వ్యవహరిస్తానని అన్నారు.

# కొందూటి నరేందర్ ఆధ్వర్యంలో

## జేష్ట మాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు..

### అన్నదాత బండారి రమేష్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణంలో జేష్ట మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు. బండారి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల సత్యనారాయణ, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ మాధురినందకిషోర్, 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్, ఎద్మ రఘమారెడ్డి, నవీన్ కుమార్, తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు కత్తి శేకరప్ప,ఎం.వెంకట్ రెడ్డి ఆర్ఐ,అభిలాష్, శ్రీనివాస్ గౌడ్,గోపాల్, అమరలింగేశ్వర ప్రవీణ్,శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు,ఆగిరు కృష్ణయ్య దంపతులు, సాయి ఈశ్వర్ రెడ్డి దంపతులు,శేఖర్ రెడ్డి దంపతులు,సుదీప్ జాదవ్ దంపతులు, పోకల శేఖర్ పరమేశ్వరి దంపతులు,మల్చలం బిక్షపతి దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్,మహావీర్, రాజేష్ మాలాని,పోలే రాజేశ్వర్,అంతటి శ్రీనివాస్ గౌడ్,నక్కల చిన్న,ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.




# విరబూసిన బ్రహ్మకమలం..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ నందు సూదం పద్మ సాగర్ ఇంట్లో శనివారం రోజు రెండు బ్రహ్మకమలాలు వీరబుయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతియేట మా ఇంట్లో దాదాపు ఆరు బ్రహ్మకమలాలు పూస్తాయి అని తెలిపారు.

# గంజాయి పట్టివేత.

## ఐదుగురు నిందితులు అరెస్టు డిమాండ్.

**పెన్ పహాడ్ :జూన్ 14, ప్రజావినికిడి,:** ఐదుగురు వ్యక్తుల నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన సంఘటన సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో జరిగింది. డి ఎస్ పి. వి ప్రసన్నకుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం 9 గంటల సమయంలో అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ తన పోలీసు సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదు బైకులపై ఐదుగురు వ్యక్తులు అతివేగంగా అనుమానాస్పదంగా దురాజ్ పల్లి వైపు వెళ్తున్నారు. ఎస్సై గోపికృష్ణ తన పోలీస్ సిబ్బందితో వారిని వెంటాడి చాలా చాకచక్యం తో వారిని పట్టుకున్నారు. దొరికినవారు పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామంనకు చెందిన బొమ్మ కంటి గోపి. పేరం శ్రీకాంత్. పేరం శివ. పెన్ పహాడ్ కు చెందిన ఇంద్రవెల్లి జీవన్ కుమార్. నారాయణ గూడెం గ్రామానికి చెందిన పర్సనబోయిన రమేష్ లు ఉన్నారు. ప్రతి వ్యక్తి దగ్గర 100 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే వారిని అరెస్ట్ చేసి 500 గ్రాముల గంజాయిని. 5. బైకులు. 3. సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని విచారించడం జరిగింది. బొమ్మ కంటి గోపి. పేరం శ్రీకాంత్ లు గత కొన్ని నెలల క్రితం ఒరిస్సాకు వెళ్లగా ఆ ఒరిస్సా సరిహద్దుల్లో గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా కొనుగోలు చేసుకుని దాచుకున్నట్లు వారు తెలిపినట్లు వారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. పెన్ పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణను పోలీసు సిబ్బందిని డి .ఎస్ .పి ప్రసన్న కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ ,సి ఐ .జి రాజశేఖర్ ఎస్సై గోపికృష్ణ పోలీస్ కానిస్టేబుల్స్ ప్రవీణ్ మహేష్ వంశీ సైదులు రమేష్ లింగరాజు పాల్గొన్నారు.

# రాయికల్ పెద్ద చెరువులో అక్రమంగా చేపల వేట

## ఇదేమని ప్రశ్నిస్తే దాడికి యత్నం -గతంలో కూడా ఇదే తీరుతో చేపలు పట్టిన వైనం.. మత్స్యకారుడికి తీరని అన్యాయం.. -షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ పెద్ద చెరువులో కొందరు తండావాసులు అక్రమంగా చేపలు పట్టారు.ఇదేమని ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని గతంలో కూడా అనేక పర్యాయాలు దొంగతనంగా చేపలు చెరువులో పడుతూ మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తున్నారని చెరువు గుత్తేదారు శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు పెద్ద చెరువులో కొంతమందితో కలిసి శంకర్ నాయక్ అనే వ్యక్తి ప్రోద్బలంతో చేపలు పట్టారని బాధితుడు శ్రీనివాస్ తెలిపారు.గతంలో కూడా కొందరు ఇదే చెరువులో అక్రమంగా చేపలు పట్టారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కోసం ఇప్పటివరకు ఇదే చెరువును వేలంపాటలో కొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇదేవిధంగా కొంతమంది తనను వేధించారని,ఇప్పుడు కూడా మళ్లీ అక్రమంగా చేపలు పడుతూ వేధిస్తున్నారని తెలిపారు. 4 లక్షల రూపాయలకు వేలంపాటలో చెరువును కొన్నట్లు తెలిపారు.వచ్చే సంవత్సరం జూన్ 26 నాటి వరకు తనకు చెరువు పై పూర్తి హక్కులు ఉన్నాయని, అందులో చేపలను పెంచి పోషిస్తున్నట్లు తెలిపారు.ఇప్పుడు శంకర్ నాయక్ ప్రోద్బలంతో కొంతమంది అక్కడ అక్రమంగా చేపలు పడుతున్నారని దీనికి సంబంధించిన తమ వాళ్ళు ఫోటోలు వీడియోలు తీసుకుంటుంటే దాడి చేసేందుకు సిద్ధమయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.అక్రమంగా చేపలు పడుతూ తమకు ఆర్థికంగా నష్టం కల్పించడమే కాకుండా మానసికంగా హింసించి దాడికి ప్రయత్నించిన శంకర్ నాయక్ తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు శ్రీనివాస్ మీడియాకు తెలిపారు..

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

## భక్తులకు అన్నదానం చేసిన రియల్ ఎస్టేట్ మిత్ర బృందం సభ్యులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రియల్ ఎస్టేట్ మిత్ర బృందం సభ్యులు డి శంకర్, అన్నారం రవి కుమార్ గౌడ్,చందు గౌడ్, లక్ష్మణ్ నాయక్ చౌహాన్,సిటీ కేబుల్ రవి,ఏ హనుమంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన రియల్ ఎస్టేట్ మిత్రబృందం సభ్యులను దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి,కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, రవి,సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవో నం.118 బాధిత కాలనీల సమస్యలను పరిష్కరించండి..

## - సీఎం ని కోరిన మధుయాష్కి గౌడ్..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని జీవో నం.118 బాధిత కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను మధుయాష్కీ గౌడ్ శనివారం రోజు కలిశారు.ఈ సందర్భంగా లోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్,నాగోల్ డివిజన్ తదితర ప్రాంతాలలో 2007 నుంచి రిజిస్ట్రేషన్ల సమస్య ఉన్న విషయాన్ని వివరించారు.ఎంపీగా మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్య వహించిన రేవంత్ రెడ్డి గారికి



రిజిస్ట్రేషన్ల సమస్య తెలుసునని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి కోసం హడావుడిగా స్వార్థపూరితంగా జీఓ 118 ను తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించకపోగా.. కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని వివరించారు. అప్పటి సీఎం ఫోటోతో పాటు కన్వీనియన్స్ డీడ్ లను అందజేశారని..వాటి వల్ల ఇళ్లకు బ్యాంక్ లోన్లు రాకపోగా ,ఆ భవనాలకు విలువ లేకుండా పోయిందని వివరించారు.ఆ భవనాలను విక్రయించే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించిన తీరుతో ప్రజలంతా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. సమస్యను ఉన్నతాధికారులకు వివరించి.. పరిష్కరించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా సీఎం ని మధుయాష్కీ కోరారు.ఈ మేరకు జీవో నం.118 సమస్యను వివరిస్తూ పరిష్కరించాలని లేఖను అందజేశారు.

# నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యలు తీరుస్తా..

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఓనర్స్ అసోసియేషన్ వారి భవనం నందు చుట్టుపక్కల కాలనీ అసోసియేషన్ వారి సమావేశంలో ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి కి విన్నపించారు.దానిలో భాగంగా వారు మాట్లాడుతూ,కొన్ని కాలనీ నందు డ్రైనేజ్ ఓవర్ ఫ్లో కావడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి అని కావున డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.అలాగే రాత్రిపూట కొన్ని చిల్లర మూకలు రోడ్డుమీద గంజాయి సేవిస్తూ రోడ్డు మీద పోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.అని తెలిపారు.అలాగే లక్కీ రెస్టారెంట్ వద్ద అక్రమ పార్కింగ్లు పెట్టి కాలనిలోకి రాకుండా ఇబ్బందుల గురిచేస్తున్నారు అని తెలిపారు.అలాగే మా ఒక్క కాలనీ అసోసియేషన్ భవనంలో నీటి కొరత ఉన్నది.దానికి ఒక బోరు ఇప్పించాలని కోరారు.అలాగే రాత్రిపూట పోలీసు బందోబస్తు పెంచాలని కోరారు.అలాగే కొన్ని కాలనీలలో విద్యుత్ స్తంభాలు అలాగే వొంగిపోవడం జరిగింది అని వాటిని సరిచేయాలని కోరారు.అలాగే 10 నూతన స్తంభాలు మంజూరు చేయాలని కోరారు.అలాగే పెరిగిన జనాభా నేపథ్యంలో గతంలో వేసిన మంచినీటి పైప్లైన్ స్థానంలో నూతన పైప్లైన్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు రోడ్ల మీద వ్యాపారం చేస్తూ తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు గురిచేస్తున్నారు అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తప్పకుండా మీరు చెప్పిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి కాలనీల యందు గస్తీ పెంచుతామని తెలిపారు.అలాగే ట్రాఫిక్ విషయంలో అధికారులు పిలిపించి తగు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.అదేవిధంగా నూతన డ్రైన్స్,మంచినీటి వ్యవస్థ మెరుగుపరచడం జరుగుతుంది తెలిపారు.అలాగే నూతన స్తంభాలు అలాగే ఒంగిపోయిన స్తంభాలు మేరుగుపరుస్తామని తెలిపారు.ఎవరు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దు అని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం నా వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ, ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు ఆనంతుల రాజారెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి.చిరంజీవి,బిఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి,కాలనీవాసులు యుగంధర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వెంకట రెడ్డి,వి.రవీందర్ రెడ్డి,శ్రీనివాసాచార్యులుగోపాల్ రావు,శ్రీనివాసరావు,సుదీర్ రెడ్డి,బీమిడి వెంకట్ రెడ్డి,కర్రీ సూర్య ప్రకాష్,అరవింద్ రెడ్డి,నాగేంద్ర ప్రసాద్,అశోక్ కుమార్,శ్రీనివాస్ రావు,వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ నూతన కమిటీ సభ్యులు..అర్చకులు..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్, ధర్మకర్తలు శనివారం రోజు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం కు దేవాలయ వేద పండితులు ఈ సందర్భంగా తమ ఆశీర్వాదాన్ని అందించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చి దర్శించుకోవాలని సీఎం ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు.కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి , ఆలయ ఈవో లావణ్య ,ఆలయ ధర్మకర్తలు దుర్గా రెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి,తోకటి కిరణ్, గోపాల్ రెడ్డి,ఓరుగంటి నరేష్,కంచర్ల కవిత, విష్ణువర్ధన్ రెడ్డి,పూల నాగరాజు,బండి గారి శ్రీనివాస్ గౌడ్,సంతోష్ కుమార్,సింగంశెట్టి శ్రీనివాస్,ఆలయ మాజీ చైర్మన్లు ఈశ్వరమ్మ యాదవ్,నల్ల రఘుమా రెడ్డి,డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఓబీసీలంతా ఏకమై అధికారాన్ని చేజిక్కించుకోవాలి..

## మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నరహరి..



**ప్రజావినికిడి, (నాంపల్లి):**
దేశంలోని ఓబీసీలంతా ఏకమై అధికారాన్ని చేజిక్కించుకోవాలని మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఐఎఎస్ అధికారి నరహరి పిలుపునిచ్చారు.
ఓబీసీలు ఆర్థిక, సామాజిక%శీ%గా కొంత లబ్ధి జరిగినా, రాజకీయంగా వెనుక పడ్డారన్నారు.దేశం యావత్తు ఓబీసీలు గురించి చర్చ జరుగుతుందన్నారు. తెలంగాణలో బీసీల గురించి యువత, మేధావులు ఆలోచిస్తున్నారని అన్నారు.శనివారం నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ అడిటోరియంలో ప్రముఖ ఐఎఎస్ నరహరి, హైకోర్టు అడ్వకేట్ పృథ్వీరాజ్ సింగ్ లు కలిసి రచించిన ఓబీసీల పుస్తకావిష్కరణ సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా వచ్చిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,టిపిసిసి ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టిఎస్ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచంద్రరావు,బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు హాజరై "ఓబీసీల పోరుబాట" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ నరహరి మాట్లాడుతూ, దేశంలో 80 కోట్ల ఓబీసీల ఆశయాలు, ఆశలు,సమస్యలు, వాటి పరిష్కారాలపై 'ఓబీసీల పోరుబాట' పుస్తకాన్ని రాశానని తెలిపారు.ఇప్పటికి తాను11పుస్తకాలు రాసినట్టు తెలిపారు. కేంద్రం జనగణలో కులగణనపై నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, బడ్జెట్లో నిధులు, సంక్షేమ పథకాలు ఎవరికి ఏ వర్గానికి ఎంత అందుతున్నాయో తెలియాలంటే కులగణనతోనే సాధ్యమన్నారు. కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతదని నమ్ముతున్నట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 50 శాతం ఉన్న ఓటీసీలు అసెంబ్లీ స్థానం నుంచి 15 నుంచి 20 శాతం మంది ఉన్నారని చెప్పారు.జనాభా ప్రకారం ఓబీసీలకు రాజకీయ రిజర్వేషను లు అమలు చేస్తే, అధికారంతోపాటు సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బీసీ నినాదాన్ని భుజానికి ఎత్తుకొని జోడో యాత్ర చేపట్టా రని గుర్తు చేశారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారత్యంలో సర్వే శాస్త్రీయ బద్ధంగా జరిగిందన్నారు. బీసీలకు విద్యా ,ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభలలో రెండు బిల్లులను ఆమోదించామన్నారు. ఈ బిల్లులను కేంద్రం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. బీసీలంతా కులాలు పక్కనపెట్టి, హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యువత పుస్తకాలు చదివి గత చరిత్ర తెలుసుకోవాలని, అప్పుడే భవిష్యత్తుకు ముందడుగు వేస్కోవచ్చని సూచించారు.ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సమాజహితం కోరుతూ ఐఏఎస్ అధికారి నరహరి 'ఓబీసీల పోరుబాట' పుస్తకం రాయడం అభినందనీయమన్నారు.తెలంగాణ సమాజానికి ఈ పుస్తకం స్ఫూర్తిదాయకమన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాలకులు సంపూర్ణంగా అమలు చేయటం వల్లే ఏబిసిడి వంటి ఉద్యమాలు తలెత్తుతున్నాయని అన్నారు.బీసీల్లో చైతన్యం,సామాజిక స్పృహ వచ్చిందని అన్నారు.కానీ వర్గాలకు తాను ఉన్నానంటూ భరోసా కల్పించే నాయకత్వం రావాలని ఆకాంక్షించారు.

# పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం



**ఖమ్మంజూన్ 14ప్రజావినికిడి:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.

# విధులకు డుమ్మా కుదరదిక...

**జూన్ 14ప్రజావినికిడి:**ఉద్యోగులు సమయపాలన పాటించేలా తెలంగాణ ప్రభుత్వం పకడ్బంది చర్యలు చేపడుతోంది ఇందులో భాగంగా జిల్లా పరిషత్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగులకు ఈనెల 16 నుంచి ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని అమలు చేయ నుంది ఈ మేరకు కార్యాలయాల్లో యంత్రాలు బిగించనున్నారు.సమయపాలనకు అవకాశం
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలులో మండల స్థాయి అధికారులది కీలక పాత్ర మండల పరిషత్ పాలకవర్గాల గడువు గతేడాది జులైలో నాలుగో తేదీన ముగిసింది ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది గ్రామం నుంచి మండల స్థాయి వరకు వారే పర్యవేక్షించాలి ఎంపీడీవో ఎంపీవో పర్యవేక్షకులు సీనియర్ జూనియర్ సహాయకులు పిఆర్ ఏఈలు గృహ నిర్మాణ శాఖ ఏఈలు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఏ.పీ.వో లు సాంకేతిక సహాయకులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉద్యోగులు సిబ్బంది సేవలందిస్తారు. వీరంతా నిత్యం వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. సమయపాలన పాటించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కొందరు అధికారులు వివిధ కారణాలు చూపుతూ విధులకు డుమ్మా కొడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే ముఖ గుర్తింపు హాజరు అమలు కానున్నాయని కొంత సమాచారం తెలుస్తుంది.



# ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు



**జూన్ 14ప్రజావినికిడి:**
కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలించుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్కు ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.
హైదరాబాద్లో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.
"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు.రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు.
కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు.నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.

# డబ్ల్యూటీసీ విజేతగా సౌతాఫ్రికా..




## 27 ఏళ్ల కల సాకారం -5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు



దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 218 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 138 పరుగులు చేసింది. ఇక్కడ కంగారూ జట్టు 74 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. లార్డ్స్‌లో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో, మొత్తం 200ం పరుగుల లక్ష్యాన్ని 4 సార్లు మాత్రమే ఛేదించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని కారణంగా దక్షిణాఫ్రికాకు విజయం కొంచెం కష్టంగా అనిపించింది. సమస్య ఏమిటంటే, దక్షిణాఫ్రికా దీనికి ముందు 5 సార్లు మాత్రమే టెస్టుల్లో మొత్తం 250ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అది కూడా, చివరిసారిగా 2008 సంవత్సరంలో అలా చేసింది. కానీ, ఐడెన్ మార్క్రామ్, టెంబా బావుమా బ్యాటింగ్ చేసిన విధానం తర్వాత, దక్షిణాఫ్రికాకు ఎటువంటి ప్రతికూలతలు ఎదురుకాలేదు. దీంతో విజయానికి మార్గం సులభం అయింది. ఫలితంగా దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా మూడో రోజునే 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనిలో టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్ మధ్య మూడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది. అయితే, నాల్గవ రోజు ఆట ప్రారంభమైనప్పుడు ఆ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించలేదు. మూడవ రోజు 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన టెంబా బావుమా, నాల్గవ రోజు తన స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించగలిగాడు. పాట్ కమ్మిన్స్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. మూడవ వికెట్‌కు బావుమా, మార్క్రామ్ మధ్య మొత్తం 147 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్‌ల భాగస్వామ్యానికి బ్రేకులు పడొచ్చు. కానీ, బ్రేక్ అవ్వడానికి ముందే, వారిద్దరూ తమ పనిని పూర్తి చేశారు. తమ జట్టును విజయ ఢంకా మోగించి %ఔజ% టైటిల్‌ను కైవసం చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. మంచి విషయం ఏమిటంటే, బావుమా ఔట్ అయిన తర్వాత, మార్క్రామ్ ఒక చివరలో నిలిచి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. అయితే, మార్క్రామ్ అద్భుతమైన ఇన్నింగ్స్ విజయానికి 6 పరుగుల ముందు ముగిసింది. మార్క్రామ్ 136 పరుగులు చేశాడు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**సంక్షిప్త స్కోర్లు:**
ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్
సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్
ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్
సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5

**రెండు జట్ల ప్లేయింగ్-11**
దక్షిణాఫ్రికా: టెంబా బావుమా (కెప్టెన్), ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రామ్, వియాన్ ముల్డర్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి.
ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్.






## ఒలింపిక్ చాంపియన్‌కు ఆర్య జోడీ షాక్

# వరల్డ్‌కప్‌లో స్వర్ణం కైవసం

మ్యూనిచ్: ఒలింపిక్ చాంపియన్‌కు షాకిచ్చిన భారత షూటింగ్ జోడీ ఆర్య బోర్స్-అర్జున్ బబుతా స్వర్ణాన్ని కైవసం చేసుకొంది. ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్‌లో శనివారం జరిగిన 10 మీ ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్ స్వర్ణ పోరులో ఆర్య-అర్జున్ జంట 17-7తో చైనాకు చెందిన వరల్డ్ చాంపియన్ ద్వయం జీఫీ వాంగ్-లిహావో షెంగ్‌ను చిత్తు చేసింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్జున్ (317.7 పాయింట్లు), ఆర్య (317.5)లు మొత్తం 635.2 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలవగా.. షెంగ్-వాంగ్ జంట 635.9 పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకొన్నారు.

# కేన్ జట్టుకు కెప్టెన్ గా రికీ పాంటింగ్

### ఓపెనర్లుగా సెహ్వాగ్, మాథ్యూ హెడెన్ -కేన్ విలియమ్సన్ 21వ శతాబ్దపు అత్యుత్తమ జట్టు ఎంపిక





న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఆస్ట్రేలియా మాజీ ఓపెన్ మాథ్యూ హెడెన్ 21వ శతాబ్దపు ఆల్‌టైమ్ టెస్ట్ ఎలెవెన్‌ను ప్రకటించారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో ఛానెల్ వేదికగా జరిగిన షోలో.. ఈ ఇద్దరు ఆటగాళ్లు అత్యుత్తమ టెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేశారు.కేన్ విలియమ్సన్ ఎంపిక చేసిన 21వ శతాబ్దపు ఆల్‌టైమ్ ఎలెవన్‌లో భారత్ నుంచి ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కింది. మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌తో పాటు క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీలకు కేన్ విలియమ్సన్ అవకాశం ఇచ్చాడు. ఆశ్చర్యకరంగా తన ఫ్రెండ్ విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలకు కేన్ మామ చోటివ్వలేదు.సెహ్వాగ్‌తో పాటు మాథ్యూ హెడెన్‌లను ఓపెనర్లుగా పేర్కొన్న కేన్ మామ.. రికీ పాంటి, సచిన్ టెండూల్కర్, స్టీవ్ స్మిత్, ఏబీ డివిలియర్స్‌లను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంపిక చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీని కీపర్‌గా పేర్కొన్నకేన్ మామ.. పేసర్లుగా డేల్ స్టెయిన్, షోయబ్ అక్తర్, గ్లేన్ మెక్‌గ్రాత్‌లను ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్‌గా ముత్తయ్య మురళీధరన్‌కు అవకాశం ఇచ్చాడు. తన జట్టుకు రికీ పాంటింగ్‌ను కెప్టెన్ చేశాడు.మరోవైపు మాథ్యూ హెడెన్.. భారత్ నుంచి ఇద్దరు ఆటగాళ్లకే చోటిచ్చాడు. విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్‌లను మాత్రమే తను అత్యుత్తమ జట్టులోకి తీసుకున్నాడు. ఓపెనర్లు అలిస్టర్ కుక్, డేవిడ్ వార్నర్‌లను ఎంపిక చేసిన మాథ్యూ హెడెన్, జాక్వస్ కల్లీస్, బ్రియాన్ లారా, విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్‌లను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంపిక చేశాడు. వికెట్ కీపర్‌గా ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను ఎంచుకున్న హెడెన్.. ప్యాట్ కమిన్స్, బ్రెట్‌లీ,జేమ్స్ అండర్సన్‌లను పేసర్లుగా ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్‌గా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్ వార్న్‌కు అవకాశం కల్పించాడు. మాథ్యూ హెడెన్, వీరేంద్ర సెహ్వాగ్, రికీ పాంటింగ్(కెప్టెన్), సచిన్ టెండూల్కర్, స్టీవ్ స్మిత్, ఏబీ డివిలియర్స్, మహేంద్ర సింగ్ ధోనీ(కీపర్), డేల్ స్టెయిన్, షోయబ్ అక్తర్, గ్లేన్ మెక్‌గ్రాత్, ముత్తయ్య మురళీ ధరణ్.అలిస్టర్ కుక్, డేవిడ్ వార్నర్, జాక్వస్ కల్లీస్, బ్రియాన్ లారా(కెప్టెన్), విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్, ఆడమ్ గిల్‌క్రిస్ట్(కీపర్), ప్యాట్ కమిన్స్, బ్రెట్‌లీ, జేమ్స్ అండర్సన్.

# ప్రణతికి కాంస్యం

## ఆసియా జిమ్నాస్టిక్స్

న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన ప్రణతి నాయక్ ఆసియా సీనియర్ మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప వాల్ట్ విభాగంలో కాంస్యం సాధించింది. దక్షిణకొరియాలోని జెచియాన్‌లో శనివారం జరిగిన ఫైనల్లో 30 ఏళ్ల ప్రణతి 13.466 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానం దక్కించుకుంది. యిహాన్ ఝూంగ్ (చైనా, 13.650) స్వర్ణం, థీ క్విన్ (వియత్నాం, 13.583) రజతం నెగ్గారు. భారత్‌కే చెందిన ప్రొతిష్ట సమంత (13.016) నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ప్రదర్శనతో ఆసియా స్థాయి పోటీలలో 3 పతకాలు అందుకున్న భారత జిమ్నాస్టుగా ప్రణతి రికార్డుకెక్కింది. దీంతో దీపా కర్మాకర్ (రెండు పతకాలు)ను అధిగమించింది. 2019, 2022 ఆసియా చాంపియన్‌షిప్సలో ప్రణతి కాంస్యాలు నెగ్గింది.



# కమిన్స్ పై మాజీ క్రికెటర్ల విమర్శలు




ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై ఆ దేశ దిగ్గజ క్రికెటర్ మాథ్యూ హెడెన్‌తో పాటు సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ విమర్శలు గుప్పించారు. ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీ సరిగ్గా లేదన్నారు. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికా విజయం ముంగిట నిలిచింది. 282 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 56 ఓవర్లలో 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. ఎయిడెన్ మార్క్రమ్(159 బంతుల్లో 11 ఫోర్లతో 102 బ్యాటింగ్) సెంచరీతో చెలరేగితే.. టెంబా బవుమా(121 బంతుల్లో 5 ఫోర్లతో 65 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు అజేయంగా 143 పరుగులు జోడించారు. సౌతాఫ్రికా విజయానికి 69 పరుగుల అవసరం కాగా.. ఆస్ట్రేలియా గెలవాలంటే 8 వికెట్లు కావాలి.అయితే ఈ పరిస్థితికి ప్యాట్ కమిన్స్ చెత్త కెప్టెన్సీ కారణమని డేల్ స్టెయిన్, మాథ్యూ హెడెన్ అన్నారు. అటాకింగ్ ఫీల్డ్ సెటప్ కాకుండా డిఫెన్సివ్ ఫీల్డింగ్‌తో మూల్యం చెల్లించుకున్నాడని విమర్శించారు. 'ఫీల్డ్ సెటప్ విషయంలో ఆసీస్ తప్పిదం చేసింది. అటాకింగ్ ఫీల్డ్ సెటప్ కాకుండా డిఫెన్సివ్ ఫీల్డింగ్‌తో మూల్యం చెల్లించుకుంది. ర్యాన్ రికెల్టన్, మల్డర్‌లను ఔట్ చేసిన తర్వాత బవుమాపై ఆసీస్ ఒత్తిడి తేవాల్సింది. ముఖ్యంగా క్యాచింగ్ కవర్ ఏరియాస్‌లో తక్కువ డిఫెన్సివ్‌గా.. మరింత అటాకింగ్‌గా ఫీల్డ్ పెట్టాల్సింది. ఆరంభంలో బంతులు కాస్త పైకి లేచి ఉంటే సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయేది. ఆస్ట్రేలియా మ్యాచ్‌పై పట్టు సాధించేది. కానీ ఆసీస్ పెద్ద పొరపాటు చేసింది.ఆట స్వభావం మారడం వల్ల స్ట్రైక్ రొటేషన్ సులువైంది. భాగస్వామ్యం పెరగడంతో సఫారీ బ్యాటర్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. మరోవైపు ఆసీస్ బౌలింగ్ లైనప్ ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. పిచ్ కండిషన్స్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయి. కానీ డబ్ల్యూటీసీ గెలవాలంటే ప్రత్యర్థిని ఆలౌట్ చేయాల్సిందే.'అని మాథ్యూ హెడెన్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా వ్యూహాలపై డేల్ స్టెయిన్ కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. బంతి స్లిప్స్‌లోకి కూడా వెళ్లని పిచ్‌పై మెరుగైన క్యాచింగ్ పొజిషన్స్ పెట్టాల్సిందన్నాడు. 'ఆసీస్ ఫీల్డ్ సెటప్ నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆటకు అనుగుణంగా మన వ్యూహాలు మారాలి. ఈ రోజు బంతి ఎక్కువగా బౌన్స్ కాలేదు. స్లిప్ ఫీల్డర్ వైపు బంతి వెళ్లనే లేదు. భారత్ వంటి కండిషన్స్‌లో షార్ట్ కవర్, షార్ట్ మిడ్ వికెట్ ఫీల్డర్స్‌ను పెట్టవచ్చు. కానీ సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి కండిషన్స్‌లో కార్డన్ స్లిప్స్ బెటర్. బంతి వేగంగా వెళ్లని పరిస్థితుల్లో మెరుగైన క్యాచింగ్ పొజిషన్స్‌లో ఫీల్డర్స్‌ను పెట్టాలి.'అని డేల్ స్టెయిన్ అభిప్రాయపడ్డాడు.

# మంచు విష్ణు 'కన్నప్ప' ట్రైలర్ విడుదల

బహుభాషా నటుడు విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కన్నప్ప' అధికారిక తెలుగు ట్రైలర్ విడుదలైంది. ఈ సినిమాలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ వంటి దిగ్గజ నటులు నటిస్తుండటంతో సినిమాపై మొదటినుంచీ భారీ అంచనాలున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్, ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంది, ముఖ్యంగా తిన్నడి పాత్రధారి పలికే సంభాషణలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ట్రైలర్ ప్రారంభంలోనే, "ఏ దేవుడు లేరు జీవులు లేరు... అది వట్టి రాయి" అంటూ తిన్నడి పాత్ర తనదైన శైలిలో భగవంతుని ఉనికిని ప్రశ్నించే సంభాషణలతో ఆకట్టుకుంటుంది. శివుడిని "రాయి" అని సంబోధించడంపై గూడెంలోని పెద్దల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. "శివుడిని రాయి అంటావా?", "రాయిని రాయనక ఏమంటారు?" వంటి సంభాషణలు కథలోని సంఘర్షణను స్పష్టం చేస్తున్నాయి. ఆ తర్వాత కాలంలో... "ఈ వాయులింగ రహస్యం కాపాడటానికి నా ప్రాణాల సైతం అర్పిస్తాను. ఈ గూడెంలో ఏ బిడ్డకీ ఆపద రానివ్వను ఇది నా ఆన, తిన్నడి ఆన" వంటి డైలాగ్‌లు తిన్నడి పాత్రలోని ధీరత్వాన్ని, నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

"ఆ పెద్దోళ్ళందరికంటే నేనే పెద్దోడిని, నన్ను మించిన




శివభక్తుడు ఈ సృష్టిలో లేడు" అని తిన్నడు ధీమాగా చెప్పడం, "నువ్వు నీ దేవుడు తోడు దొంగలే" వంటి మాటలు అతని తిరుగుబాటు స్వభావాన్ని, అచంచల విశ్వాసాన్ని చాటుతున్నాయి. "శివయ్య అని మనసారా పిలువు" అన్న మాటలకు, "అది ఈ జన్మలో జరగదు" అని బదులివ్వడం తిన్నడి పాత్రలోని వైవిధ్యాన్ని సూచిస్తుంది. "తెలివిలో నీకన్నా గొప్పవాడు ఒకడు ఉన్నాడని తెలిసి అతని బొటనవేలు తెంపించింది నువ్వే కదా" అనే సంభాషణ ద్వారా పరోక్షంగా ఏకలవ్యుడి ప్రస్తావన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

మొత్తంమీద, ట్రైలర్ ద్వారా 'కన్నప్ప' చిత్రం ఒక గొప్ప శివభక్తుడి కథను భారీ హంగులతో, బలమైన భావోద్వేగాలతో తెరకెక్కిస్తున్నట్లు స్పష్టమవుతోంది. విజువల్స్, నేపథ్య సంగీతం, ముఖ్యంగా పవర్ ఫుల్ డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. విష్ణు మంచుతో పాటు మోహన్ బాబు, ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ వంటి హేమాహేమీలు నటిస్తుండటంతో ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక ప్రత్యేక చిత్రంగా నిలిచిపోతుందని అభిమానులు ఆశిస్తున్నారు. 'మహాభారతం' వంటి విజయవంతమైన సీరియల్‌ను అందించిన ముకేశ్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వ ప్రతిభ, విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఎంతో కాలంగా ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ట్రైలర్ మంచి అనుభూతిని పంచిందని చిత్ర వర్గాలు తెలిపాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, 'కన్నప్ప' చిత్రాన్ని ఈ నెల 27వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులతో పాటు ఇతర భాషల వారిని కూడా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# కుబేర మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

## హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.
వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే..ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు -ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు- చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

# ఏలూరులో సందడి చేసిన బాలయ్య, సంయుక్త మీనన్



ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నటి సంయుక్త ఏలూరు నగరంలో సందడి చేశారు. ఏలూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ నగల దుకాణాన్ని నటి సంయుక్తతో కలిసి బాలకృష్ణ ప్రారంభించారు.
ఈ సందర్భంగా తన తాజా మూవీ అఖండ 2 తాండవం గురించి బాలకృష్ణ ముచ్చటించారు. మూవీ నిర్మాణం పూర్తి అయిందని, చిత్రం చాలా బాగా వచ్చిందన్నారు. ఇటీవలే టీజర్ విడుదలైందని చెప్పారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ మూవీ సెప్టెంబర్ 25న విడుదల అవుతుందని ఆయన వెల్లడించారు.
కాగా, నటుడు బాలకృష్ణ, నటి సంయుక్తను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు అక్కడికి తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# చదువులో నేను చాలా పూర్: రానా



తాను సినిమా విద్యార్థినని, జీవితంలో తనకు తెలిసిన చాలా విషయాలు సినిమా మాధ్యమం నుంచే నేర్చుకున్నానని ప్రముఖ తెలుగు నటుడు రానా దగ్గుబాటి అన్నారు. పాఠశాల రోజుల్లో తాను చదువులో చాలా వెనుకబడేవాడినని, రోజంతా కామిక్ పుస్తకాలు చదువుతూ గడిపేవాడినని ఆయన సరదాగా గుర్తుచేసుకున్నారు. తాజాగా విడుదలైన తన స్ట్రీమింగ్ షో 'రానా నాయుడు-2' సందర్భంగా ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ రానా ఈ విషయాలు పంచుకున్నారు. 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' వంటి విలక్షణమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించడంలో ఆయనకున్న నైపుణ్యం గురించి అడిగినప్పుడు ఆయన ఈ విధంగా స్పందించారు. "ఒక భారతీయుడిగా, మనందరినీ కలిపి ఉంచేది భిన్నత్వంలో ఏకత్వమే అని నేను భావిస్తాను. మన దేశం ఎంతో వైవిధ్యభరితమైనది. నేను వివిధ ప్రదేశాలలో పెరిగే అదృష్టం కలిగింది. నేను చెన్నైలో పుట్టాను, కొంతకాలం అక్కడే పెరిగాను, తర్వాత హైదరాబాద్‌కు మారాను, ఆపై ముంబైలో పనిచేయడం ప్రారంభించాను" అని రానా తెలిపారు. తాను ఎన్నో విభిన్న సంస్కృతులను చూశానని ఆయన పేర్కొన్నారు. ఏ పని వాతావరణంలోనైనా సినిమా, కళలు, వినోద రంగాలే అత్యంత వైవిధ్యభరితమైనవని, ఎందుకంటే ఇక్కడ ఎవరికీ నిర్దిష్టమైన కట్టుబాట్లు ఉండవని ఆయన అభిప్రాయపడ్డారు. రానా ఇంకా మాట్లాడుతూ, "మీరు ఏ నేపథ్యం నుంచి అయినా రావచ్చు. మీ నేపథ్యం ఎంత విభిన్నంగా లేదా ఆశ్చర్యకరంగా ఉంటే, కొన్నిసార్లు మీరు అంత మంచి కథ చెప్పగలుగుతారు. ఈ ప్రయాణమంతా సాగినా, భారతదేశం గురించి నాకున్న జ్ఞానం ఇంకా పరిమితంగానే ఉందని నేను భావిస్తున్నాను. సంబంధాలపై నా అవగాహన కూడా తక్కువే. నేను సినిమా ద్వారానే విషయాలు నేర్చుకున్నాను. ఈ రోజు నా జీవితంలో నాకు ఏది తెలిసినా, అది సినిమా వల్లే. నేను స్కూల్లో చాలా పేలవమైన విద్యార్థిని. ఏమీ చదివేవాడిని కాదు. కేవలం కామిక్ పుస్తకాలు చదవడం, సినిమాలు, కొన్ని టీవీ షోలు చూడటమే నా పని" అని వివరించారు.
"మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి, మీరు ఎవరో, ఎక్కడి నుంచి వచ్చారో అర్థం చేసుకోవడానికి సినిమా, కళలు మాత్రమే మార్గమని నేను నమ్ముతాను. ఇదే ఒక వ్యక్తి పొందగలిగే అతిపెద్ద విద్య. ప్రేక్షకులుగా, మీరు ప్రతిసారీ విభిన్నమైన విషయాలను చూడాలనుకుంటారు. కాబట్టి, ఎవరూ వినని కథలను ప్రేక్షకులకు అందించడం నా బాధ్యతగా భావిస్తాను" అని ఆయన జోడించారు.

# దర్శకుడిగా మారుతున్న రాహుల్ రామకృష్ణ

టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు- తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.



# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

## రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల

ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రెస్సింగ్ ÷-టస్టైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613